# హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం విజ్ఞానవంతమైన ఉపదేశముల ఆధారంగా పవిత్ర ఖుర్ఆన్ విశిష్టతలు, స్థాయి అంతస్తు, గొప్పతన వివరణ పాకిస్తాన్,బుర్కీనాఫాసూ,బంగ్లాదేశ్ అహ్మదీయులకై మరోసారి దుఆ పిలుపు

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 17.03.2023 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشۡهَدُ أَنۡ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ۔
بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ۔ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ۔ اِيَّاكَ نَعۡبُدُ وَاِيَّاكَ نَسۡتَعِيۡنُ۔ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ۔ صِرَاطَ الَّذِيۡنَ اَنۡعَمۡتَ عَلَيۡهِمۡ ۙ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

గత కొన్ని వారాల నుండి ఖుత్బాలలో పవిత్ర ఖుర్ఆన్ స్థాయి, అంతస్తులు, విశిష్టతలు ప్రస్తావించ బడుతున్నాయి. పవిత్ర ఖుర్ఆన్ దృష్టిలో ధర్మ స్థాయి ఏమిటి, మానవుని శక్తులపై దాని ప్రభావమేమిటి, ఏమి వుండవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఇందుకు ఇంజీల్ ఎలాంటి సమాధానము ఇవ్వలేదు. ఎందుకనగా ఇంజీల్‌లో వివేక పద్ధతులు లేవు. కాని పవిత్ర ఖుర్ఆన్ ఎంతో వివరంగా ఈ సమస్యను పరిష్కరిస్తుంది. మానవుని సహజ శక్తులను మార్చుట, ఎలుగుబంటిని మేకగా మార్చుట అనగా శక్తిమంతుణ్ని బలహీన వ్యక్తిగా మార్చుట పవిత్ర ఖుర్ఆన్ పని కాదు. వాస్తవానికి ధర్మ ముఖ్యమైన బాధ్యత ఏమనగా శక్తులు, బలములు సహజంగా మానవుని లోపల వున్నాయి. కావున వున్నటువంటి శక్తులు, ప్రతిభను తన తన సమయము, సందర్భమును బట్టి వినియోగించుటకు మార్గదర్శనము చేయుటయే ధర్మము వహించు బాధ్యత. ఒకరి సహజ శక్తిని మార్చివేయుట ధర్మం పని కాదు. దానిని సమయానుసారము వినియోగించుటకు మార్గదర్శనము చేయుట దీని బాధ్యత. ఒకే శక్తి పై అధిక దృష్టి సారించకుండా సర్వ శక్తులను వినియోగించుటకు ఆదేశించవలెను. అసలు ఉద్దేశము సంస్కరణ, మెరుగుతనం. ఈ ఉద్దేశము ఎలా పూర్తి అగునో అందుకు కృషి చేయవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను పూర్తిగా అర్థం చేసుకోవడం లేదను విషయము నిజమే. కాని పవిత్ర ఖుర్ఆన్ నిజమైన అర్థమును బహిర్గతపరచాలని అల్లాహ్ తఆలా ఇప్పుడు సంకల్పించెను. అల్లాహ్ తఆలా నన్ను ఇందుకే అవతరింపజేశాడు. నేను పవిత్ర ఖుర్ఆన్‌ను దివ్యవాణి, సువార్తవాణి ద్వారా అర్థము చేసుకుంటాను. పవిత్ర ఖుర్ఆన్ బోధన ఎటువంటిదనగా దీనిని ఎవరు విమర్శించలేరు. వివేకవంతమైన విషయములతో పూరించి వున్నందున తత్వజ్ఞానులు సైతం విమర్శించలేరు. పవిత్ర ఖుర్ఆన్ వైభవమును ప్రస్తావిస్తు జమాఅత్‌ను వారు (అ) ఇట్లు ఉపదేశించారు. పవిత్ర ఖుర్ఆన్ గురించి గ్రహించండి. ఇందులో పుణ్యములు, దుష్టత్వముల

వివరములు గలవు, భవిష్యత్తు కాలపు వార్తలు గలవు. ఎటువంటి విమర్శకు గురికాని మతమును ఇది ప్రవేశపెట్టును. ఎందుకనగా దీని శుభములు, ఫలములు తాజాగా అందుతాయి. ఈ గర్వము పవిత్ర ఖుర్‌ఆన్‌కు మాత్రమే గలదు. ప్రతి వ్యాధికి చికిత్సను అల్లాహ్ తఆలా ఇందులో సూచించెను. అన్ని శక్తులను సంస్కరించెను. బాహ్య దుష్టత్వమును దూరము చేయు మార్గము కూడ చూపించెను. అందుకే పవిత్ర ఖుర్‌ఆన్‌ను పఠిస్తుండండి. దుఆ చేస్తుండండి. తమ నడవడిని దాని బోధనకు అనుగుణంగా మార్చుకొనుటకు ప్రయత్నించండి.

పవిత్ర ఖుర్‌ఆన్‌ను గ్రహించవలెనని సూచిస్తు వారిట్లనిరి. దురాచారముల నుండి దూరముండుటయే మంచిది. లేనిచో క్రమ క్రమంగా శాసనములో జోక్యము పెరుగుతుంది. కావున ఇతరత్రా స్మరణలో వెచ్చించే సమయమును పవిత్ర ఖుర్‌ఆన్‌ను గ్రహించుటలో వెచ్చించుట ఎంతో ఉత్తమము. దురాచారముల నుండి మనము దూరముండవలెను. పవిత్ర ఖుర్‌ఆన్ అనువాదము, విశ్లేషణను పఠించుటకు అధిక శ్రద్ధ చూపవలెను. వచ్చే వారములో రమజాన్ ప్రారంభమవుతుంది. కావున ఈ రమజాన్‌లో కూడ ప్రత్యేకంగా మనము పవిత్ర ఖుర్‌ఆన్ పఠించవలెను, చదివించుటకు, అర్థము చేసుకొనుటకు ప్రయత్నించవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. మనసు కఠినత్వమును మృదువు చేయుటకు పవిత్ర ఖుర్‌ఆన్‌ను పదే పదే పఠించుట ఉత్తమమైన మార్గము. ఎక్కడెక్కడ దుఆ వస్తుందో అక్కడ ఇదే రకంగా అల్లాహ్ నన్ను కరుణించవలెనని విశ్వాసి మనసు ఆశిస్తుంది. పవిత్ర ఖుర్‌ఆన్ సామెత ఒక తోట వంటిది. ఒక చోట ఒక పుష్పమును ఎన్నుకోగా ముందుకు వెళ్లి మరో రకమైన పుష్పమును ఎన్నుకుంటాడు. అందుకే ప్రతి సందర్భమును బట్టి లాభము పొందవలెను. దీని ద్వారా ఆధ్యాత్మిక ప్రగతి కలుగుతుంది. మానవుడు ఆదేశములు, నిషేధములను స్వయంగా పాటించవలెను. అల్లాహ్ ఆదేశించిన విషయములను పాటించవలెను, నిషేధించిన విషయముల నుండి దూరముండుటకు ప్రయత్నించవలెను. తోట నుండి ఎన్నుకునే పుష్పములు ఇవే.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. గౌరవనీయ అనుచరులు (రజి) హదీసులకు పవిత్ర ఖుర్‌ఆన్ కంటే తక్కువగా ప్రాధాన్యతనిచ్చేవారు. హదీసులు తర్వాత వ్రాయబడినవి, కాని కొందరు అనుచరులు కొన్ని సార్లు వ్రాసుకునే వారని కూడ గుర్తుంచుకోవలెను. ఒకసారి హజ్రత్ ఉమర్ (రజి) ఏదో విషయములో తీర్పు వెల్లడిస్తుండగా ఒక వృద్ధురాలు హదీసులో ఈ విధంగా వ్రాయబడిందని చెప్పెను. కాని వారు (రజి) ఇట్లు సమాధానమిచ్చిరి. నేనొక వృద్ధురాలి కొరకు దైవ గ్రంథమును మార్చలేను. ఇదే వాస్తవము, దీనినే మనము అవలంభించవలెను. లేనిచో దురాచారములు వ్యాపించును. ఇదే కారణమున ముస్లిములలో దురాచారములు వ్యాపించినవి. ఇవి పవిత్ర ఖుర్‌ఆన్ నుండి దూరము చేస్తున్నవి. సామాన్య ప్రజలలో అధికులు మూర్ఖులే. నామమాత్రపు ఉలమాలు వారిని ఎటు వైపు తీసుకొనిపోతారో అటు వైపు వెళ్తారు. తద్వారా దురాచారములు వ్యాపిస్తాయి. అయినను మనము పవిత్ర ఖుర్‌ఆన్‌ను మారుస్తున్నామని మనపై నింద మోపుతారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ముస్లిములు ఎప్పటి వరకైతే పూర్తిగా పవిత్ర ఖుర్‌ఆన్‌ను అనుసరించరో, దానికి కట్టుబడి వుండరో వారెలాంటి ప్రగతి సాధించలేరు. వారు (అ) ఇట్లనిరి. పవిత్ర ఖుర్‌ఆన్ వజ్రముల సంచి, కాని దీని గురించి ప్రజలకు తెలియదు.

విచారము! ప్రజలు చాలా ఉత్సాహము, ఆసక్తితో పవిత్ర ఖుర్ఆన్ వైపు దృష్టి సారించరు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. పవిత్ర ఖుర్ఆన్ విషయమును అర్థమయ్యేలా వివరిస్తుంది. పవిత్ర ఖుర్ఆన్ గట్టి, దృఢమైన నిదర్శనము ఇవ్వని విషయము లేనే లేదు. పవిత్ర ఖుర్ఆన్ సాహిత్యము, వాక్చాతుర్యము తమలో ఒక ఆసక్తి కలిగి వుంది. దీని బోధనలో వివేకము, ఆసక్తి వున్నట్లే దీని నిదర్శనములు కూడ చాలా ప్రభావితమైనవి. పవిత్ర ఖుర్ఆన్‌తో మరో పుస్తకము పోటీ పడలేదు. పవిత్ర ఖుర్ఆన్‌ను చదివినప్పుడు పవిత్ర ఖుర్ఆన్‌లో చూసిన విషయమునకు అక్కడే నిదర్శనమును అన్వేషించండి. వారు (అ) ఇట్లనిరి. మేము ప్రవేశపెట్టుతున్న పవిత్ర ఖుర్ఆన్‌తో మంత్ర, తంత్రము పారిపోవును. దీనికి పోటీగా ఎలాంటి బూటకము, మంత్రము నిలబడలేదు. పవిత్ర ఖుర్ఆన్ ఎటువంటి అద్భుతమైన ఆయుధమనగా దీనికి పోటీగా మరే బూటకము నిలిచే అవకాశము లేదు. ఇది మొద్దుబారని ఆకాశ ఆయుధము. మనము ఆధ్యాత్మిక, విద్యాపరమైన స్థితిని మెరుగుపరచుకొనుటకు, వ్యతిరేకులను ఖండించుటకు మనము పవిత్ర ఖుర్ఆన్ వైపు ఎంతో శ్రద్ధ చూపవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. పవిత్ర ఖుర్ఆన్ ఎంతో గొప్ప గ్రంథము. ఇది జాతులలో శాంతికి పునాది వేసెను, ప్రతి జాతి సందేశహరుణ్ని అంగీకరించెను. ప్రపంచమంతటా ఈ గర్వము పవిత్ర ఖుర్ఆన్‌కు మాత్రమే గలదు. అది ఇట్లు బోధించెను. لَا نُفَرِّقُ بَيْنَ اَحَدٍ مِّنْهُمْ وَنَحْنُ لَهٗ مُسْلِمُوْنَ అనగా ఓ ముస్లిములారా! ఇట్లనండి. మేము ప్రపంచములోని ప్రవక్తలందరిని విశ్వసిస్తాము, వారి మధ్య ఎలాంటి వ్యత్యాసమును పాటించము, అనగా కొందరిని నమ్మడం మరికొందరిని తిరస్కరించడం మేము చేయము. వారు (అ) ఇట్లు సవాలు విసిరిరి. ఇటువంటి శాంతిని బోధించే మరో గ్రంథమున్నచో దాని పేరు చెప్పండి. పవిత్ర ఖుర్ఆన్‌ను అనుసరించినచో ఇదే ప్రపంచములో మోక్షపు సంకేతములు కనిపిస్తాయి. ఇందులో ఎంతటి జ్ఞానములు, రహస్యములు గలవనగా దేవుని వద్దకు చేరుట నుండి నిలువరించు అనుమానములన్నిటిని వివేకముతో రద్దు చేయు సామర్థ్యము ఇందులో గలదు. పవిత్ర ఖుర్ఆన్ ఖచ్చితమైన, నమ్మకమైన శాసనము. సందేహాలకతీతమైనది.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. అల్లాహ్ తఆలా ఇంతకుముందు విడి విడిగా ప్రణాళికలను పంపించెను. అనంతరం అలాగే దేవుడు ఒక్కడు అయినట్లే మానవులందరు ఏకము కావలెనని ఆశించెను. అందరిని ఏకము చేయుటకు పవిత్ర ఖుర్ఆన్ పంపించెను. గత ప్రవక్తలు, గ్రంథముల బోధనలు కథల రూపంలో ఉండెను. వాటిని విద్యా రూపంలో మార్చి పవిత్ర ఖుర్ఆన్ మేలు చేసెను. పవిత్ర ఖుర్ఆన్‌ను చదవనంత వరకు ఆయా కథల నుండి ప్రజలు మోక్షము పొందలేరు. పవిత్ర ఖుర్ఆన్‌ను చదివి దానిని కథగా భావించిన వారు దానిని అవమానించారు. పవిత్ర ఖుర్ఆన్ పూర్తిగా కాంతి, వివేకము, విజ్ఞానమని మేము ప్రపంచానికి తెలియజేయదలచినందుకే మా వ్యతిరేకులు మాకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. పవిత్ర ఖుర్ఆన్ ఒక సజీవ, కాంతమయ గ్రంథమని అల్లాహ్ తఆలా మాకు తన కరుణతో స్పష్టముగా తెలిపెను. కావున మేము వారి వ్యతిరేకతను ఎందుకు పట్టించు కోగలము.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. పవిత్ర ఖుర్ఆన్‌లో అద్భుతమైన జ్ఞాన సంపద గలదు. దానిని తౌరాత్, ఇంజీల్‌లో అన్వేషించుట వ్యర్థమే అగును. కావున దీని అర్థము, భావములను

గ్రహించుటను ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవలెను. తద్వారా అల్లాహ్ తఆలా శాసనము గొప్పగా మనకు తెలియును. వారు (అ) ఇట్లనిరి. పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఆరంభము నుండి చివరి వరకు ఆదేశములు, నిషేధముల వివరములు గలవు. పఠిస్తున్నప్పుడు వాటిని అన్వేషించవలెను. వాటిని తమ జీవిత భాగముగా చేసుకోవలెను. అప్పుడే మను అల్లాహ్ తఆలా శాసనమును పూర్తిగా సద్వినియోగం చేసుకోగలము. పవిత్ర ఖుర్‌ఆన్‌లో అన్ని వున్నాయి. కాని జ్ఞానము లేనిదే దానిని పొందలేము.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. పవిత్ర ఖుర్‌ఆన్ విజ్ఞానముల నిధి. ప్రాపంచిక శుభములు సైతం దానితోటే ముడిపడి వున్నాయి. ఇందు కొరకే అల్లాహ్ తఆలా సందేశహరులను పంపి, తన చివరి గ్రంథమును అవతరింపజేసెను. తద్వారా దాని ప్రభావములను తెలుసుకొని ప్రపంచము సురక్షితంగా వుండాలని అల్లాహ్ తఆలా భావించెను. పవిత్ర ఖుర్‌ఆన్ బోధనకు అనుగుణంగా తమను తాము మార్చుకొనుటకు ప్రయత్నించడంతో పాటు ప్రపంచానికి ఈ బోధనను తెలియజేసి, ఆధ్యాత్మిక, బాహ్య వినాశనము గురించి చైతన్యం తేవలెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతమున్న బియ్యీన్ (సర్వోన్నత ప్రవక్త), పవిత్ర ఖుర్‌ఆన్ సర్వోత్తమ గ్రంథము. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చూపిన ఆదర్శమును, పవిత్ర ఖుర్‌ఆన్ అందించిన బోధనను విడిచి మోక్షము లభించదు. ఇదే మా మతము, విశ్వాసము. ఈ విషయము సాధారణ ముస్లిములకు కూడ అర్థమైనచో బాగుండును. తద్వారా వారు ఈ కాలపు ఇమామ్‌ను గుర్తింతురు గాక!

ఖుత్బా జుమా ముగింపులో హుజూరె అన్వర్ పాకిస్తాన్, బుర్కీనాఫాసూ, బంగ్లాదేశ్ అహ్మదీయుల కొరకు దుఆ చేయాలని మరల పిలుపునిచ్చిరి. హుజూరె అన్వర్ ఇట్లనిరి. పాకిస్తాన్ అహ్మదీయుల కొరకు, దేశ సాధారణ స్థితిగతుల కొరకు దుఆ చేయండి. బుర్కీనాఫాసూలోని అహ్మదీయుల కొరకు దేశ సాధారణ స్థితిగతుల కొరకు దుఆ చేయండి. బంగ్లాదేశ్ అహ్మదీయుల కొరకు దుఆ చేయండి. అల్లాహ్ తఆలా వారిని కూడ రక్షించుగాక! అక్కడ మరల నేడు మౌల్వీలు ఏదో అల్లరి చేయాలని సంకల్పిస్తున్నారు. ప్రపంచములో ఎక్కడెక్కడ అహ్మదీయులున్నారో అందరి కొరకు దుఆ చేయండి.

ఇప్పుడు రమజాన్ కూడ ప్రారంభము కానున్నది. నేను చెప్పినట్లు ఇందులో ప్రత్యేకంగా పవిత్ర ఖుర్‌ఆన్‌ను పఠించడంతో పాటు దానిని అర్థము చేసుకొనుటకు, దుఆలు చేయుటకు ప్రత్యేక దృష్టి సారించండి. అల్లాహ్ తఆలా మనందరిని ఇందుకు అనుగ్రహించుగాక! రమజాన్ శుభములను సద్వినియోగం చేసుకొనుటకు అనుగ్రహించుగాక! (ఆమీన్)

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ

اَعْمَالِنَا مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ وَنَشْهَدُ اَنْ لَّا اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ اِنَّ اللّٰهَ يَأْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ يَعِظُكُمْ

لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*